



# హింసధ్వని

-కె.వి నరేంద

ప్రభాకర్ ఉల్లాసంగా కబుర్లు చెబుతూ వంటింట్లో ఉల్లిగడ్డలు, క్యారెట్లు చకచకా తరుగుతున్నాడు. రజనికి వంటింట్లో పూర్తి సాయం చేస్తూ ''మా తరం వాళ్ళు వెనకటి మగాళ్ళలా కాదు...స్త్రీలని తలుపు చాటుకి వుంచట్లేదు. ఇంటిపనిలో, వంటపనిలో మేము చేస్తున్నంత హెల్ప్... ఏ కాలంలోనూ ఏ మగాళ్ళూ చేయలేదు. అందుకే మాతరం మగాళ్ళే గొప్పంటాను.'' అన్నాడు.

రజని ఓరకంట ప్రభాకర్‌ని చూసి నవ్వుకుంది.

''మీరు చెప్పేది నిజమే...మాకు పూర్తి సాయం అందిస్తున్నారు కాదనట్లేదు సరే కాని...'' అని ఆగిపోయింది.

''సరే కాని...ఏంటి చెప్పు...ఏనాడైనా నీ మాటకి విలువివ్వకుండా కించపర్చానా? అందులోనూ నాది ఎదుటివాళ్ళని అర్థం చేసుకునే గుణం. నాదేకాదు. ఈ కాలం మగాళ్ళలో డెబ్బయ్‌శాతం నాలాగే...విషయమేంటీ చెప్పు...''

''ఏమీ లేదు...ఆర్నెల్లు ఉద్యోగం మానేద్దామనుకుంటున్నాను'' అంది.

ఆ మాటకి ప్రభాకర్ మొహం చప్పున మాడిపోయింది.

''ఆర్నెల్లు మానేస్తావా? ఎందుకు?'' అన్నాడు ఆందోళనగా...ఉల్లిగడ్డలు తరగటం మర్చిపోయి.

''ఏమీ లేదు...డిగ్రీ కాగానే ఉద్యోగం, ఉద్యోగం కాగానే పెళ్ళి, పెళ్ళితో పిల్లలు, రోజూ ఆఫీస్... రొటీన్.... రొటీన్... ఎడతెగని శ్రమ... ఎల్‌కేజీ చదువునించీ అలసట... అలసట... ఎందుకు... నాలో సహజసిద్ధమైన ఆడతనం ఆర్నెల్లయినా గృహిణిగా వుండాలని కోరుకుంటోంది...''

''నీకేమైనా పిచ్చా... అదేం ఆలోచన... ఆర్నెల్లుంటే నెలకి ఆరువేల చొప్పున ముప్పయ్ ఆరువేలు నష్టం తెలుసా...'' కొంచెం ఆవేశంగా అన్నాడు.

రజని పేలవంగా నవ్వింది.

''అది కాదండీ... మొన్న చింటూగాడు ఏమడిగాడో తెల్సా... మమ్మీ... రోజూ స్కూల్లో లంచ్‌టైంలో అందరు మమ్మీలు వచ్చి అన్నం తినిపిస్తారు. నువ్వెప్పుడూ రావు... మవ్వ ఉద్యోగం మానేసి స్కూల్‌కొచ్చి అన్నం తినిపించవూ అని బ్రతిమాలాడు...''

''వాడి బొంద... వాడికేం తెలుసు... మనం కష్టపడేది వాళ్ళకోసమేనని పెద్దయ్యాక గాని వాళ్ళకు తెలీదు.'' కోపం ఇంకొంచెం పెరిగింది.

''అది కాదండీ.... అంతకు ముందు బంటీ కూడా ఏమందో తెల్సా... మమ్మీ... అయిదు గంటలకి ఆటోలో మేం ఇంటికొచ్చేసరికి... నువ్వూ, డాడీ ఆఫీసుల్నించి రారు. పింకీకైతే ఇంటికెళ్ళగానే వాళ్ళమ్మ ఎదురొచ్చి బోర్నవిటా ఇస్తుందట... నువ్వొక్క రోజైనా ఎదురుగా రావేంటి మమ్మీ అంది...''

దాని మొహం... ఆటోకి ఎదురొచ్చి... బోర్నవిటా అందివ్వగానే ఏమొస్తుందట? సంపాదించేది వాళ్ళ కోసమేనని తెలుసుకోరు. ఈ రోజుల్లో ఇద్దరూ సంపాదిస్తే కాని తెల్లారదు అని ఆ చిన్నపిల్లలకేం తెల్సు.... అయినా ఇంత చిన్న కారణాలకి ఆర్నెల్లు లీవ్ పెడతాననటం మూర్ఖత్వం...'' ప్రభాకర్ నిర్లక్ష్యానికి రజనికి కోపం వచ్చింది.

''వాళ్ళ కోసమే కాదు... ఉద్యోగ బాధ్యతల్లో పడి మాకు సంబంధించిన కొన్ని అనుభూతుల్ని కూడా కోల్పోతున్నాం. రెండు గంటలు రథం ముగ్గేసుకోవాలని... తలారా స్నానం చేసి మనసునిండా శివస్తోత్రం చదువుకోవాలని... పిల్లల్ని ఒడిలో పడుకోబెట్టుకుని ఎన్నెన్నో చందమామ కథలు చెప్పుకోవాలని... వాళ్ళ కళ్ళల్లో మెరుపులు చూడాలని... ఇంకా చాలా వున్నాయి...'' ఉద్వేగంగా అంది రజని.

ప్రభాకర్ రజని మాటలకి విస్తుపోయాడు. రజనిని ఒక పిచ్చిదానిలా చూసాడు. ''అలాంటి చిల్లర పనుల కోసం ముప్పయ్ ఆరువేలు నష్టపోదామా? నీకేమైనా పిచ్చిపట్టిందా?'' కోపం తారాస్థాయికి చేరింది.

''ఆ అనుభూతులు కోల్పోతుంటేనే జీవితం నిస్సారమై ఏదో వెలితి ఏర్పడుతోంది. ముఖ్యంగా మా ఉద్యోగినీల్లో అంతరాంతరాల్లో పేరుకుంటున్న అసంతృప్తి ఇది. ఆ అనుభూతుల్ని తిరిగి పొందటం కోసమే ...కనీసం ఆర్నెల్లయినా లీవ్ పెడదామనుకుంటున్నాను.''

''నువ్వు లీవ్ పెడితే చంపేస్తాను'' ప్రభాకర్ అరిచినంత పనిచేసాడు. రజని కళ్ళల్లో నీళ్ళొచ్చాయి.

''ఇప్పటివరకూ మా తరమే గొప్ప మగాళ్ళని ప్రగల్భాలు పలికారు కదా! ఎక్కడా మీ గొప్ప...'' అంది ఉక్రోషంగా.

''ఇంత పనిచేసి పెడుతున్నాం... కన్పించట్లేదా?'' ఉల్లిగడ్డల ప్లేటు ఎత్తిపడేస్తూ అన్నాడు.

''మీ సహకారంలో స్వార్థముంది... సంపాదించే

భార్యని కాబట్టి టైం ఎడ్జస్ట్‌మెంట్ కోసం, మేం తెచ్చే జీ
కోసం మీరు ముసుగేసుకుంటున్నారు. తప్పితే.... ఆర్నె
లీవ్ పెడుతున్నాననగానే... మీరు ఉల్లిగడ్డలు తరవ
ఆగిపోయి పావుగంటైంది. ముప్పయ్ ఆరు వేల జ
రాదని తెలిసాక మీ నిజ రూపమేంటో తెలుస్తోంద
రజని ఆవేశంగా అంది.

ఆ మాటకి రజని చెంప ఛెళ్లుమంది.

ఆ దెబ్బకి మమ్మీడాడీల గొడవని భయంగా చూ
ఇద్దరు పిల్లల్లో చప్పున కన్నీళ్ళొచ్చాయి. డాడీ కో
భయమేసినా అమ్మ ఏడుస్తుంటే బేలగా చూస్తుం
యారు.

ప్రభాకర్ రజనిని తిడుతూనే డ్రెస్ వేసుకుని స్కూ
మీద ఆఫీస్‌కు వెళ్ళిపోయాడు.

ఇంతలో స్కూల్ ఆటో రావటంతో పిల్లలిద్దర్నీ పం
సింది. పిల్లలిద్దరిలోనూ ఒకటే ఆలోచన 'ఈ రోజు స
లేకుంటే బావుండేది. అమ్మని ఓదేర్చేవాళ్ళం' అని
తిరిగి చూస్తూ వెళ్ళలేక వెళ్ళలేక ఆటోలో వెళ్ళిపోయ

రజని మొహం కడుక్కుంది. గుండె బరు
మారింది.... ఎవరికీ ఏమీ చెప్పుకోలేని స్థితి... ఆ
వెళ్ళాలనిపించ లేదు... కాని అనవసరంగా ఒక్క
క్యాజువల్ లీవ్ వేస్ట్ చేసావని వచ్చాక ప్రభాకర్ కేకల
డన్న భయానికి భారంగా ఆఫీస్‌కి తయారైంది.

ఇంటికి తాళం వేస్తూ హ్యాండ్ బ్యాగ్ చూసుకుంది.
పోనూ బస్ చార్జీలకుగాను పదిహేను రూపా
మించి హ్యాండ్ బ్యాగ్‌లో వేసుకోనివ్వడు. రజనికి
దంతో కూడిన నవ్వొచ్చింది.

''నిజంగా.... ప్రభుత్వం మెటర్నటీ లీవ్ మీద
నెలల జీతం ఇవ్వకపోతే... అసలు గర్భం రాక
చూసే వాళ్ళేమో... థాంక్‌గాడ్'' అనుకొని బస్టాండ్
గబా బయలుదేరింది.

నిండు గర్భిణిలా వచ్చిన బస్సులోకి పద్మవ్యూ
హం చొరబడ్డట్టుగా అతికష్టమ్మీద చొరబడింది. అ
లేటుకి ఆఫీసర్‌కి ఏం కారణం చెప్పాలా అని ఆలో
పడింది.

''టికెట్ మేడం'' అని వినిపించడంతో చిల్లర
తీసిచ్చింది. మనుష్యుల మధ్య నలిగిపోతున్న ఆ లే
క్టర్ని చూడగానే మనసు చివుక్కుమంది. టికెట్
న్నాక ఆమె పక్కన చోటుండటంతో 'కూచోండి
అంటూ సీటిచ్చింది. తన ఎస్.ఆర్ గబగబా
టూనే 'ఏ ఆఫీస్ మేడం' అంది.

'పంచాయితీ రాజ్' అంది రజని క్లుప్తంగా.

'అదృష్టవంతులు... ఫ్యాన్ కింద కూచుండి
కుంటారు'' తల తిప్పకుండానే నవ్వుతూ అంది.

''ఎలా వుంది ... నీ జాబ్?'' అంది రజని క్యా
టీగా. ఆమె తల తిప్పి చూసింది... ఆ కళ్ళల్లో
కోట్లు ప్రశ్నలు... మెరుపులా పాకిన సన్నటి
దాన్ని కప్పేసిన కన్నీటిపొర...

''ఆర్థిక పరిస్థితులు లేదా మగాడి బలవంత
ఒక[illegible] ఉద్యోగం చేయిస్తాయి తప్ప కావాల
ఇలాంటిది కోరుకోరు...'' అనేసి వెళ్ళిపోయిం
టిక్కెట్ అనుకుంటూ...

''ఆర్థిక పరిస్థితులు లేదా మగాడి బలవంతం
మనసు మీద కొరడాతో కొట్టినట్టు... గిలగిల్లా
మరో పదినిమిషాల్లో కొన్ని టిక్కెట్లిచ్చి వచ్చి క
ఎస్.ఆర్ నింపి కొంచెం రిలీఫ్‌గా ఫీలయింది. స్త్రీ

# పదచదరంగం-15

కూర్పు:
ఎస్.పార్థసారథి




## ఆధారాలు

**అడ్డం**

1.ఇనుమును బంగారంగా మార్చే రసశిల
4.బ్రహ్మదేముడు
5.రాబోవు నది
6.నేల
10.నాయకీ నాయకుల ఎడబాటు
11.ఇలా తన్నుక చస్తారు
13.సేన
14.పనికూన
15.దశకుమార చరిత్ర వ్రాసిన సంస్కృత కవి
18.పరుగెత్తే లోహం

**నిలువు**

1.అభోజనం ఉండటం
2.ప్రేమ సయ్యాటలు
3.ఇక్కడ నుంచే వచ్చింది గంగ
4.గారడీ విద్య
7.స్వేచ్ఛ
8.బాకా
9.నెత్తి మీద నాలుగు పరకల జుత్తు
12.ఈ చక్రాన్నే జ్యోతిర్మండలం అంటారు
16.పెద్ద ద్రమ్మ
17.ఏడున్నర గడియల కాలం

**పదచదరంగం-14 సమాధానాలు:**

**అడ్డం**
1.వేత్రావధానము
7.రష
8.విధవ
9.సోకు
12.లతాంతము
13.తిరుమల
15.రుచి
16.భవంతి
17.శూల
20.శతావధానము

**నిలువు**
2.త్రాసు
3.ధాళధళ్యం
4.ముష్టి
5.ఇక్ష్వాకుల తిలక
6.తిరుమల తిరుపతి
10.జాతర
11.మరుత్తు
14.జవంజవ
18.కళ
19.కూన

(9వ పేజీ తరువాయి)

అఫ్‌కోర్స్... నా ఇంటి పని నేను చేసుకుంటూ నేను పనిమనిషినా అని పిలవటం అంటే మానసికంగా కుటుంబ సభ్యులతో దూరంగా వుంటున్నట్టే... సంసారమన్నాక మానసిక బంధం వుండాలి'' అంది మంజుల.

మంజుల మాటల్లోనూ నిలువెత్తు నిజం కనపడింది రజనికి. అదే ఆలోచిస్తూ రజని ఇల్లు చేరింది.

అప్పటికే... ప్రభాకర్ పిల్లలిద్దరికీ స్నానాలు చేయించి నైట్ డ్రెస్‌లు వేసాడు. రజని ముభావంగా వంట పనిలో మునిగిపోయింది.

డైనింగ్ టేబుల్ మీద అన్నీ సర్దుతున్నప్పుడు స్వీట్స్ పట్టుకొచ్చింది ఎదురింటి అమ్మాయి ప్రత్యూష.

''నేను ఎం.సి.ఎ పాసయ్యానాంటీ...'' అంటూ ...

స్వీట్స్ తీసుకుంటూ ప్రభాకర్ అడిగాడు ''ఏదైనా జాబ్‌లో జాయిన్ అవుతున్నావా''? అని. ఆ ప్రశ్నకి ఆ అమ్మాయిలో కలవరం, కోపం ఒకేసారి కనిపించాయి.

''లేదంకుల్... నేను హౌస్‌వైఫ్‌గా సెటిలవ్వ దామనుకుంటున్నాను...'' అంది దృఢంగా.

''అదేంటి? ఇంత చదువూ చదివీ...'' ప్రభాకర్ ఆశ్చర్యపోయాడు. రజని కూడా!!

''అవునంకుల్...ఎల్.కె.జీ నుంచి ఈ ఎం.సి.ఎ వరకూ నా చదువుకి మా నాన్న మూడు లక్షలు ఖర్చు చేసాడు. ఇప్పుడు పెళ్ళికి అయిదు లక్షలు కట్నం అడుగుతున్నారు. ఇంకా నేను ఉద్యోగం చేసి నెలకి పదివేలు సంపాదించి మొగుడనే వాడి చేతిలో ఎందుకు పోయాలి?

నా పట్ల అతడు చూపించే శ్రద్ధలో ఎంతవరకు నిజాయితీ వుందో ఎలా తెలియాలి???

అందుకే... హౌస్‌వైఫ్‌గా సెటిలవుతాను. నేను, నా భర్త, నా పిల్లలు, నా సంసారం అనే భావంతో హాయిగా వుంటాను. అలాంటి వాడు దొరికినప్పుడే పెళ్ళి చేసుకుంటా... కాని ఉద్యోగం చేసే ఆడదే కావాలి అనే మగాణ్ణి పెళ్ళి చూపుల పేరుతోనైనా మా ఇంటి గడప తొక్కనివ్వను...'' అనేసి వినవినా వెళ్ళిపోయింది.

ప్రభాకర్ ఖంగుతిన్నాడు.

ప్రత్యూష వెళ్ళిపోతుంటే...రజని చప్పట్లు చరిచింది.

★